# వ్యాస సుధ

(సాహిత్య వ్యాసాలు)

ప్రధాన సంపాదకులు :

## డా॥ కాకాని సుధాకర్

సంపాదక వర్గం :

కె.వి. పద్మావతి,

పి. ఉషారాణి

డా॥ విజయకుమార్ బండారు

డా॥ రత్న శేఖర్ కట్టెపోగు

డా॥ శ్రీనివాసరావు గుండెమోడ

# VYASA SUDHA (Essays)


| | | |
|---|---|---|
| First Edition | : | @ 2017 |
| Copy Right | : | Chief Editor |
| Copies | : | 500 |
| Price | : | 350/- |

**Books Available at :**
All Leading Book Shops,
*www. vyasasudha2017.org,*
*www. kinige.org*

**ISBN : 978 - 93 - 83729 - 50 - 0**



**For Communications :**
Dr. Kakani Sudhakar,
# 404, Saptagiri Brindavan Apartment,
Nallapadu, Guntur.
Phone : 9440184788,
Dr. B.Vijaya Kumar - 9866703130.



Published by : **SUCHARITHA PUBLICATIONS,**
Visakhapatanam.

Cover Design : Narasimha, Navya Sai Graphics, Chirala.

Printed at : Sri Sri Printers, VJA. Cell : 9490634849

ISBN 978-93-83729-50-0

Dr. K. SURESH KUMAR
Lecturer in Telugu
TRR Govt. Degree College
KANDUKURU, Prakasam, A.P.

# విషయ సూచిక


I. సుధాకరణీయం - ఆచార్య జి. అరుణ కుమారి VII

II. అభినందనలు - ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు XI

III. మంచి మాటలు - డా॥ విస్తాలి శంకరరావు XIV

IV. ఎందుకీ వ్యాస సుధ...? - సంపాదకులు XVI

V. కృతజ్ఞతలు సంపాదకులు XVII

1. జానపద గేయ సాహిత్యం - తరువోజ ఛందస్సు - పి. ఉషారాణి 1

2. జానపద సాహిత్యం - సామాజిక చైతన్యం - డా॥ కాకాని సుధాకర్ 14

3. సర్దార్ సర్వాయి పాపన్న కథ తులనాత్మక అధ్యయనం
- డా॥ రత్నశేఖర్ కట్టెపోగు 19

4. మాలపల్లి నవలలో భారతీయ సంస్కృతి - కె.వి. పద్మావతి 29

5. తెలుగు కథాసాహిత్యం-ముస్లిం జీవన సంస్కృతి
- డా॥ బూసి వెంకటస్వామి 34

6. ముస్లింవాద కవిత్వం-మానవతావాదం- డా॥ గుండిమెడ శ్రీనివాసరావు 44

7. జానపద సాహిత్యం-వస్తు వైవిధ్యం -డా॥ విజయ్ కుమార్ చదలవాడ 53

8. డా॥ కత్తి పద్మారావు గారి కట్టెల మోపు కవితా సంకలనం
- దళితుల జీవన విధానం - డి. సుజాత 59

9. సాహిత్య విమర్శలో ఆర్. ఎస్. సుదర్శనం గారి తాత్త్విక దృష్టి కోణం
- డా॥ టి. జాన్ కిరణ్ బాబు 63

10. 'స్త్రీ' ఒక సంస్కార రూపం - డా॥ సురేశ్ తన్నీరు 75

11. దసరా పండుగ వైభవం - డా॥ జి. వెంకట లాల్ 79

12. కళ్యాణ సుందరీ జగన్నాథ్-అలరాస పుట్టిళ్ళు కథలు-పరిశీలన
- డా॥ కె. సురేశ్ కుమార్ 90

13. దళిత కవిత్వంలో పురాణ ప్రతీకలు - డా॥ పొనుగోటి రవి కుమార్ 95

14. మా నాయన బాలయ్య : సాంఘిక దృక్పథం
- డా॥ వెంకట రామయ్య గంపా 106

15. తెలుగు కథాసాహిత్యం - గిరిజన జీవన సంస్కృతి సంప్రదాయాలు
- డా॥ హరిబాబు. జి 115

16. తెలుగు క్రైస్తవ జానపద గేయ సాహిత్యం - డా॥ కె. పుష్పమ్మ 127

Dr. K. SURESH
Lecturer in T
TRR Govt. Degree College
KANDUKURU, Prakasam, A.P.

# కళ్యాణ సుందరీ జగన్నాథ్ - అలరాస పుట్టిల్లు కథలు - పరిశీలన

- డా॥ కె. సురేశ్ కుమార్,

కథ అనగా చెప్పడం. ఒకరో, కొందరో చెబుతుండగా ఒకరో, కొందరో వినడం కథ. పిల్లల నుంచి పెద్దలదాకా, పండితుల నుంచి పామరుని దాకా అనాది నుంచి కథ మురిపిస్తానే వుంది. తెలుగు కథానికపై పరిశోధన చేసిన పోరంకి దక్షిణామూర్తి కథ పుట్టుక గురించి - "మానవుని ఊహ ఏనాడు రెక్క విప్పుకొన్నదో కథ అనాడే పుట్టింది. జీవిత గమనంలో ఎదురయ్యే రకరకాల అనుభూతులను వారిలో పంచుకోవాలన్న ఆసక్తి సహజంగా మనిషి స్వభావంలో ఉంది. ఈ క్రమంలోనే మాటలు, చేష్టలు, పాటలు, కథలు, నాట్యాలు వెలువడినాయనవచ్చు" అంటారు. (కథానికా స్వరూప స్వభావాలు - దక్షిణామూర్తి పోరంకి. పుట 1) అలాగే ఎంతో ప్రాచీన చరిత్ర కలిగిన భారతదేశం తన కథన సంప్రదాయాన్ని ప్రాచ్య పాశ్చాత్య ప్రపంచాల్లో అనేక దేశాల మీద ప్రభావం చూపి అగ్రస్థానం వహించిందంటారు.

ప్రాచీనకాలంలోని కథకూ ఆధునిక కాలంలో పాశ్చాత్య సాహిత్య ప్రభావం వలన లిఖిత సాహిత్యంలో ప్రవేశించిన కథానికకూ వ్యత్యాసాలున్నాయి. మామూలు కథకంటే ఇది సునిశితం. ప్రతి కథానికా ఒక కథే కాని ప్రతికథా కథానిక కాదు. కథ విషయ ప్రధానమైతే కథానిక శిల్ప ప్రధానం. రచయిత ఏం చెప్పాడన్నది రెండింటికి వర్తిస్తుంది. కథ ముడి వజ్రం. కథానిక సానబెట్టిన వజ్రం. దీని అందం దానికి లేదు. దీని పనితనం దాంట్లో లేదు. ఏమైనా ఈ కథానికా రచనలోకి మొదటిలోనే రచయిత్రులు సంఖ్యాపరంగా నేటికీ తక్కువగానే ఉన్నారు. బండారు అచ్చమాంబ, తాడి నాగమ్మ, కనుపర్తి వరలక్ష్మమ్మ, ఇల్లిందుల సరస్వతీ దేవి, మామిడి సత్యవతి, లలితా పీటర్, సరోజిని, అబ్బూరి ఛాయాదేవి, భానుమతి రామకృష్ణ, కె. దుర్గాదేవి, గెద్దాడ కస్తూరి, ఇలా కొందరు కథా రచనా

Dr. K. SURESH KUMAR
Lecturer in Telugu
TRR Govt. Degree College
KANDUKURU, Prakasam, A.P.

వ్యాసంగా కొనసాగిస్తున్నారు. వీరిలో కొందరు తమ అనుభవాలను, అంతర్మథనాలను వ్యక్తీకరించాలనే తపనతో రాసిన వారైతే తమ జాతిని సమాజాన్ని మార్చాలనే తపనతో కొందరు, ఉద్యమాలు, వాదాల నేపథ్యంలో మరొకొందరు కథలు రాశారు. ఈ క్రమంలో కళ్యాణ సుందరీ జగన్నాదం గురించి చూద్దాం.

నేటికాలంలో జీవతం వేగవంతమైపోయింది. ప్రతి దానికి ఉరుకులు పరుగులు ఎక్కువయ్యాయి. ఉమ్మడి కుటుంబాలు పేరుకు మాత్రమే మిగిలాయి. మన సంప్రదాయాలు, ఆచారాలు నేటి తరానికి అర్థం లేనివిగా తోస్తున్నాయి. పైగా పాశ్చాత్య సంస్కృతి, ఆచార వ్యవహారాలు దేశంలోకి, రాష్ట్రాల్లోకి, గ్రామాల్లోకి వచ్చి మన మనసులని ఆటాడిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్ని రచయిత్రులు, రచయితలు ప్రతిభావంతంగా చిత్రిస్తూనే ఉన్నారు.

అయితే ఏవో ఉద్యమాలు, వాదాల, భావజాలాలూ ఎప్పుడూ ఉంటూనే ఉన్నాయి. ఆ ప్రభావంతో రచనలు చేసేవారు ఉంటూనే ఉన్నారు. ఇటువంటి ప్రభావాలతో పని లేకుండా తమ మనసుకు నచ్చిన ధోరణిలో రాసుకోపోయేవారూ ఉన్నారు. అలాంటి వారిలో 1941లో కథా వ్యాసంగం మొదలు పెట్టి రాస్తూ, రాస్తూ ఆగి, ఆగి తిరిగి రాసిన రచయిత్రులలో కళ్యాణ సుందరీ జగన్నాదం ఒకరు.

తన కథా రచనా వ్యాసంగం గురించి పేర్కొంటూ రచయిత్రి మొదటి కథ రాయడానికి నా కృషి కొంత వున్నా, నా సాధన ఏ మాత్రం లేదు. దానికి నా సుకృతమే కారణమంటారు.

జీవితంలో ఎదురైన ఎన్నో అనుభవాలు ఊహారూపం పొంది రచనలుగా వెలువడ్డాయి. రచయిత్రి మాటల్లోనే చెప్పాలంటే.

"ఆశయాలతో, ఆశతో మనసిచ్చి వ్రాస్తూ వచ్చాను. నా ఆవేశానికి ప్రోద్భలం ఇచ్చిందీ, దారి చూపిందీ Thomas Hardy వారి సిద్ధాంతాలు నా మనస్సుకీ, హృదయానికీ చాలా దగ్గరయినాయి. "మానవ ప్రయత్నాలకు అన్నివేళలా ఫలితాలు లేవు. కాని మానవులు ప్రయత్నాలు మానకూడదు" అనే వారి మా వారి అభిప్రాయమే నేనూ నమ్ముతున్నాను. "Let us accept fatelism" అని రాస్తూ వచ్చాను అంటారు. అంతేగాక తనను ప్రేరేపించిన మరో ముఖ్య విషయం గురించి.

మరుగుపోతున్న మన పూర్వపు నాగరికతా, ఔన్నత్యమూ,

సాంప్రదాయాలూ, నమ్మకాలూ అంటే తలవంపులు తెచ్చే అజ్ఞానాలూ, మూఢత్వాలూ తప్పులూ తీసేస్తే - చాలా వరకూ అర్థయుక్తమైనవేనని తోస్తుంది. దీర్ఘంగా ఆలోచిస్తే ఆనాటి ఘనతలూ భాగ్యాలూ ఈనాటి యువతీయువకుల కళ్ళముందరికి తేవాలని నా ఉద్దేశం. దేశ ఔన్నత్యం పట్టణాలల్లోనూ, భాగ్యవంతుల జీవిత విధానాల్లోనే కాదు, ముఖ్యంగా గ్రామవాసుల సామాన్య జీవితాల్లోనే అని గదా శాస్త్రజ్ఞులంటున్నారు అంటారు. అందుకే వీరు రాసిన ఎక్కువ కథలకు నేపథ్యం పల్లె జీవితం గురించి ఎన్నో కథలు రాసినా వాటిని సరైన క్రమంలో జాగ్రత్త చేయక పోవడం వలన సంపుటాలుగా రావటానికి ఎంతోకాలం పట్టింది.

కళ్యాణ సుందరీ జగన్నాథం 'అలరాసపుట్టిళ్ళు' కథా సంపుటిలోని కథలను పరిశీలిస్తే రెండు మూడు కథలు తప్ప మిగతా కథలన్నీ గ్రామీణ జీవన నేపథ్యం గలవే. ఈ కథల్లో గ్రామీణ జీవన సౌందర్యం, పంట పొలాలు, పంట కాలువలు, పశుపక్ష్యాదులు, ఎడ్లబండ్లు, వ్యవసాయ పనులు, పండుగలు, పూలు, సూర్యోదయం, సూర్యాస్తమయం, వెన్నెల, కోయిల పాటలు, పిట్టల పలకరింపులు, పూల పరిమళాలతో కూడిన గాలి ఇలా ఆమె ఆలోచనల్లో, అంతరాంతరాల్లో నిలిచిపోయి కథా రూపంలో మన ముందు నిలుస్తాయి. మనల్ని మైమరపిస్తాయి. దీనితో పాటు గ్రామీణ జీవితాల్లోని కష్ట సుఖాలు ముఖ్యంగా జీవితంలో తట్టుకోలేని ఎదురు దెబ్బలు తగిలిన పరిస్థితులలో కూడా ఎంతో నిబ్బరంగా ఎదుర్కో గలిగే పాత్రలు మనకు కనిపిస్తాయి. ఉదా : అలరాసపుట్టిళ్ళు కథలో సత్యవతి, సౌభాగ్యవతి కథలో శివరాం. అగ్ని పుష్పంలో శ్రీదేవి, శివరాం, అంకయ్య, సుభద్రలు, రాలినపూవుల్లో రాణి, మురళి, చిరుచెమటలు, చందనంలో అలివేలు, సత్యం పాత్రలు అలాగే మాడంత మబ్బులో భాగ్యం ఇలా చాలాకథల్లోని పాత్రలు. అయితే పరిస్థితుల్ని ఎదిరించి అనుకన్నది సాధించిన పాత్రలకంటే విధిని నమ్మి నడిచిన పాత్రలే కనిపిస్తాయి. రచయిత్రే చెప్పుకున్నట్లు 'జీవితాల్లో ఉండే కష్టాలే, నా కంట్లో పడతాయి. కష్టాలంటే నాకు అభిలాష కాదు బాధ" అంటారు.

'అసుర సంధ్య' కథలో కొడుకు పట్ల మమకారంతో తల్లడిల్లే తల్లి అంతరంగా చూసి దయనీయ పరిస్థితుల్లోనూ ప్రేమ ఉంటే చాలు కదా అనిపిస్తుంది. రాలిన పువ్వులు కథలో ప్రేమ వున్నా అంతస్థుల వ్యత్యాసం వల్ల కలవని కలయికలు పరిస్థితులు దూరం చెయ్యడాలూ, పశ్చాత్తాపాలు, ఆత్మ సమర్పణలు ఇవన్నీ చూశాక ఏ విలువలూ లేని వ్యాపారం విస్తరించిన సమకాలీన సమాజాన్ని చూసి మనం నిశ్చేష్టులవుతాం. మనుషులు క్రమంగా అనుభూతులకు

దూరమయి ఎంత భౌతిక సుఖాలకోసం ఎంత 'ప్రాక్టికల్'గా జీవిస్తున్నాడో చూసి అసహ్యపడతాం. నేడు ఇటువంటి పరిస్థితులు ఎంత తీవ్రస్థాయికి చేరాయో ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు.

'ఆమె ఒక్కో కథా స్వయం సంపూర్ణ ప్రపంచం లాంటిది. ఎక్కడా పాత్రల్లో అసహజత్వముండదు భాషలో కృత్రిమత్వం కనిపించదు. రక్షాక్షతలు లాంటి ఒకటి రెండు కథల్లో భాష యాసలో ఉన్నా ఎక్కువ కథలు ఉత్తమ పురుషలోపాత్రోచిత భాషలో సాగుతాయి. "ఒక చల్లగాలి చెట్లను ఉల్లాసంగా కదిలించుకుంటూ వెళ్ళినట్లు, ఒక పువ్వు విచ్చుకున్నంత సహజాతి సహజంగా ఈమె కథలుంటాయి. పుస్తకాలు చదివి తెచ్చుకున్న 'శిల్పం' ఆమె కథల్లో లేదు. శిల్పం కూడా నేర్చుకోవాల్సిన శిల్పం అప్రయత్నంగా ఆమె సాధించినట్లు తెలుస్తుంది. 1962లో రాసిన అలరాస పుట్టిళ్ళు కథ ఆమె కథన నైపుణ్యానికి మచ్చుతునక – కథనం విషయంలో పాఠకుల ఊహకందని మలుపులతో ముగిస్తారు. ఆ మలుపు కృత్రిమంగా ఉండదు. కథలోని ముఖ్యపాత్రల మనస్తత్వానికి ముఖ్య కారణం ఆ మలుపులో ఉంటుంది. ఉదా: 'అలరాస పుట్టిళ్ళు'లో సుబ్బారాయుడు సత్యవతి వచ్చిందా ; అనడం. 'మాడంత మబ్బు' కథలో భాగ్యం విషయం లో పెద్దిరాజు ప్రవర్తనని సూచించే అంశం "అసలు బావ తను ఎవ్వరితో మాట్లాడినా ఒప్పుకోడు అను ఆదో మోస్తరు. మిగతా విషయాల్లో దేవుడి లాంటి వాడు. అనే మాటల ద్వారా చివర్లో పెద్దిరాజు భాగ్యాన్ని వదిలిపెట్టి వెళ్ళిపోయిన తర్వాత పాఠకులకి చప్పున గుర్తుకు వస్తుంది. ప్రతి కథనూ ఆ సొంతం బిగువునా నడిపించటం ఆసక్తిని రేకెత్తించటం సర్వత్ర ఉంటుంది.

స్వగతాలు గతాన్ని నెమరేసుకోవడం తర్వాత ఎలా ఉండాలో ఆలోచించుకోవడం దెబ్బతిన్న కోరికలు, నెరవేరని ఆడవాళ్ళ ఆశలు మనకు కన్నీళ్ళు తెప్పిస్తాయి. ముఖ్యంగా స్త్రీల మనస్సుల్లోని ప్రేమ, విషాదం, నెరవేరని మమకారాలూ, పొంగుకొచ్చే దు:ఖం. ఆర్ద్రత మెల్లిగా మన మనసుల్ని ఆవరిస్తాయి. ఉదా : 'పున్నమి మసకలు'లో గంగ, అసుర సంధ్యలో లక్ష్మీదేవి. 'వజ్రాల వాన'లో లచ్చక్క లాంటి పాత్రలు.

'దృశ్యమాన ప్రకృతిలో పారదర్శకంగా ప్రేమ మూర్తులయిన ఆమె స్త్రీ పాత్ర సృష్టా స్పష్టంగా కమత్తా మనకు ఆనందాన్నీ, విషాదాన్ని సమపాళ్ళలో అందిస్తాయి. కానీ వాళ్ళంతా స్వర్గలోక ప్రతినిధులుగా మన లాంటి సాధారణ మానవులకు అందని దూరంలో మానవ సుఖదు:ఖాల్ని అలంకరించుకున్న

దేవతలుగా పూరిస్తారు. ఇటువంటి వారిని గురించి. Thomas Hardy చెప్పినట్లు "A Star Looks down at me and says 'Here I and you, sand each in our Degree what do you me an to do" అన్నట్లు వాళ్ళు అక్కడే ఉంటారు. మనం ఇక్కడే ఉంటాం. ఒక కన్నీటి అల మన మీది నుంచి కదిలిపోతుంది.

ఆమె కథల్లో ప్రధానంగా కనిపించేవి కుటుంబ సంబంధాలు. స్త్రీ పురుష సంబంధాలు ఈ సంబంధాలలోని లోటు పాట్లని మధురంగా, అర్థంగా చిత్రిస్తారు. "మనుషులు జన్మత: లోటు పాట్లు ఉన్నవాళ్ళు – పుట్టుకతోనే ఎవరూ సంపూర్ణులు కారు. జీవన గమనంలో కొందిరికి సమగ్రత చేకూరుతుంది. కొందరు ఏవో పొందుతారు. కొందరు ఏవో కోల్పోతారు. తీరని కోరికలతో కొందరి జీవితం అసంపూర్తిగానే అంతమవుతుంది. రాగద్వేషాలు నిండిన ఈ ప్రపంచంలో రంగుల కలలుంటాయి. కన్నీళ్ళుంటాయి. ఘర్షణతో, సమన్వయంతో, ఫలితాలతో, ప్రశ్నలతో జీవితం సాగిపోతూ జర్మన్ మహాకవి గోథే చెప్పినట్లు "ఈ అసమగ్ర అసంపూర్ణ ప్రపంచంలో మనం ప్రశాంతంగా జీవించడం ఒక్కటే చెయ్యగలగాలి" అంటాడు. ఈ రహస్యం తెలిసిన రచయిత్రి కళ్యాణ సుందరీ జగన్నాథ్.

ఈమె కథా శీర్షికలు కూడా భావయుక్తంగా కవితా సౌరభంతో ఆకట్టుకుంటాయి. ('అలరాసపుట్టిళ్ళు', 'పున్నమి మసకలు', మూడంత మబ్బు 'చిరు చెమటలు – చందనం', 'సముద్ర జ్వాల', 'అనల జ్యోతి', 'సర్పకంకణం', 'సాయంకాలే వనాంతే' మొ॥). ఈమె తెలుగు పాఠకులు గుర్తుంచుకోదగిన కథకురాలు.

డా॥ కె. సురేశ్ కుమార్,
తెలుగు శాఖ
గవర్నమెంట్ కాలేజి,